# సిగాచి ప్రమాదంపై రౌండ్‌టేబుల్ సమావేశం:








**- బాధితులకు కోటి పరిహారం, బాధ్యులపై చర్యలకు డిమాండ్**

**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** సిగాచి ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో జూన్ 30న జరిగిన ప్రమాదంపై చనిపోయిన, గాయపడిన, గల్లంతైన కార్మికుల కుటుంబాలకు పూర్తి న్యాయం చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని పలువురు మేధావులు, కార్మిక నాయకులు, ఉద్యమకారులు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 9, 2025న సంగారెడ్డి జిల్లాలోని పటాన్చెరు మండలం, ముత్తంగిలోని పి.ఎస్సార్ గార్డెన్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు.?టీపీజేఏసీ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ శ్రీ వై.అశోక్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి ప్రొఫెసర్ కోదండరాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వక్తలు ప్రభుత్వ కౌంటర్ అఫిడవిట్‌లోని అంశాలను తీవ్రంగా విశ్లేషించారు. ప్రభుత్వం వ్యవస్థాగత లోపాలను అంగీకరించిన నేపథ్యంలో, ఈ క్రింది డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని వారు కోరారు.?ప్రధాన డిమాండ్లు:1. నష్టపరిహారం, ఆర్థిక సహాయం?రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన కోటి రూపాయల పరిహారంలో భాగంగా, మిగిలిన రూ. 75 లక్షల పరిహారాన్ని వెంటనే బాధిత కుటుంబాలకు ఒకే విడతలో చెల్లించాలి.పేలుడు ఘటనలో గాయపడిన వారికి కూడా నష్టపరిహారాన్ని రూ. 25 లక్షలకు పెంచాలి. వారి దీర్ఘకాలిక వైద్య చికిత్స ఖర్చులను పూర్తిస్థాయిలో కంపెనీయే భరించాలి.మరణించిన, గాయపడిన కార్మికుల పిల్లలకు పీజీ వరకు ఉచిత విద్యను అందించేలా ప్రభుత్వం హామీ ఇవ్వాలి.మృతుల కుటుంబాలకు ప్రతి నెలా పెన్షన్‌గా మరణించిన కార్మికుడి నెల వేతనాన్ని అందించాలి.చనిపోయిన, గల్లంతైన కార్మికులందరికీ వెంటనే డెత్ సర్టిఫికెట్లు జారీ చేయాలి.2. దర్యాప్తు, బాధ్యులపై చర్యలు:ఈ కేసు దర్యాప్తును ఒక ప్రత్యేక దర్యాప్తు బృందానికిఅప్పగించాలి.ఈ దుర్ఘటనకు బాధ్యులైన కంపెనీ యాజమాన్యంతో పాటు, భద్రతా నిబంధనలను పర్యవేక్షించడంలో నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వ అధికారులపై కూడా క్రిమినల్ చర్యలు తీసుకోవాలి 3. భవిష్యత్తులో జాగ్రత్తలు:రాష్ట్రంలోని అన్ని ఫార్మా కంపెనీలలో భద్రతను పర్యవేక్షించడానికి ఒక కఠినమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలి. భద్రతా లోపాలు ఉన్న కంపెనీలపై భారీ జరిమానాలు విధించాలి.ప్రమాదకర పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు సరైన భద్రతా శిక్షణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలి.కంపెనీలలో జరిగే తనిఖీలను పారదర్శకంగా నిర్వహించి, నివేదికలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి.ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చకపోతే, మరింత తీవ్రమైన ఉద్యమాలను చేపడతామని రౌండ్‌టేబుల్ సమావేశం హెచ్చరించింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కోదండరాం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సైంటిస్ట్ డాక్టర్ కలపాల బాబురావు, హైకోర్టు న్యాయవాది వసుధ నాగరాజ్, ఎంవిఎఫ్ జాతీయ కన్వీనర్ ఆర్. వెంకటరెడ్డి, టిపిజేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ కన్నెగంటి రవి, ఏపీసిఆర్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఉస్మాన్, మౌంట్ ఫోర్ట్ సోషల్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ వర్గీస్, పర్యావరణ వేత్త డాక్టర్ నారాయణరావు, హెచ్‌ఆర్‌ఎఫ్ రాష్ట్ర నాయకుడు శ్రీకాంత్, హెచ్ ఎం ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, ఐఎన్టీయూసీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కె. నరసింహారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రెహమాన్, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు శివ శంకర్ రావు, సిఐటీయూ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు అతిమేల మాణిక్యం, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ప్రకాష్ రావు, ట్రేడ్ యూనియన్ నాయకుడు గోవర్ధన్, యువ న్యాయవాది మెట్టు శ్రీధర్, ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బోయిని ప్రసాద్, మరియు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**- బాధిత కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా అందుకుంటాం: నర్సాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి**



**కౌడిపల్లి,వాస్తవ తెలంగాణ న్యూస్:**మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం ముట్రాజ్ పల్లి గ్రామంలో నిన్న సాయంత్రం గ్యాస్ సిలిండర్ పేలి ఒక ఇల్లు స్వల్పంగా ధ్వంసమైంది. ఈ ఘటనలో బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి పరామర్శించి, వారి సమస్యలు తెలుసుకున్నారు.ప్రమాదంలో ఎవరికీ ప్రాణనష్టం జరగకపోవడం సంతోషకరమని పేర్కొంటూ, బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా సహకారం అందేలా చర్యలు తీసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు.

# నర్సాపూర్ - తూప్రాన్ రహదారిపై యూరియా కొరకు రైతుల రాస్తారోకో





**నెలలు గడిచిన యూరియా ఎక్కడ-రైతుల ఆందోళన**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో మండలానికి చెందిన రైతులు కోఆపరేటివ్ సొసైటీ ముందు తూప్రాన్ నర్సాపూర్ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక్కొక్క కూలికి వెయ్యి రూపాయలు చొప్పున ఇచ్చి నాటు వేశామని నెలలు గడిచిన నేటి వరకు యూరియా అందకపోవడంతో పంట ఎదగక దిగుబడి రాదని దిగులు పడుతూ మాకు దిక్కెవరని . నెలలు గడిచినా కొద్దీ ఒక లారీ వస్తే ఒక సంచి అందుతే అందుతుంది లేదంటే లేదు ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయం చేసిన మాకు అప్పుల పాలే గాని ఇంకో దారి లేదని ఇకనైనా యూరియా అందియకపోతే మా బతుకులు అగమ్యగోచరమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా రైతులు రైతులు వృద్ధులు వికలాంగులు సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# తోడపెద్దుజి



అసుర సంధ్యాసమయం. ఆకాశం అరుణవర్ణం దాల్చింది. నిట్రాటకు కట్టేసున్న తోడపెద్దు కళ్లు అగ్నిగోళాల్లా ఉన్నాయి. అది ఖురంతో నేలను దువ్వుతోంది. దాని మొనదేలిన కొమ్ముల చివర్లకంటిన రక్తం.. బొట్లుబొట్లుగా నేలరాలుతోంది. దాని కాళ్లముందు నలభై ఆరేళ్ల దాసుడు విగతజీవిగా పడున్నాడు.ఊరికి దక్షిణంగా శారదానది పక్కనుంది తోడపెద్దు పెంకుల షెడ్డు! ఆ పక్కనే దాసుడు ఇల్లు! అతని కుడికాలు కాస్త అవిటి! దాంతో కుంటోడని ఎవరూ పిల్లనివ్వలేదు. తల్లిదండ్రులు కాలం చేయడంతో ఒంటరిగా ఉంటున్నాడు. అతని అసలు పేరు అప్పన్న! కానీ అందరూ 'దాసుడు' అనే పిలుస్తారు.కాసేపటికి చీకటి చిక్కగా ఆవరించింది. దాసుడి దోస్తు ముత్యాలు అతనితో ఏదో పనిపడి..“ఒరే దాసుడూ%ొ%” అంటూ పిలుస్తూ వచ్చాడు.దాసుడి జాడలేకపోవడంతో..'సెడ్లో బల్బుగూడ ఎలిగించకుండ తాడిపెద్దును సీకట్లో ఒదిలేసి ఏడకెల్లిపోనడు' అనుకుంటూ స్విచ్ వేశాడు. బల్బు వెలుగులో తోడపెద్దు ముందున్న ఆ దృశ్యాన్ని చూసి అదిరిపడ్డాడు“తాడిపెద్దు దాసుడ్ని పొడిసి సంపీసిందో%ొ%” భయంగా అరుస్తూ బయటికి పరుగుతీశాడు.అది విని ఊరి జనం ఉలిక్కిపడ్డారు. పరుగుపరుగునొచ్చారు. రక్తపు మడుగుల్లో పడున్న దాసుడ్ని చూసి కన్నీరెట్టుకున్నారు. సైదులు వస్తూనే గట్టిగా ఏడ్చేశాడు. అతడు శవం దగ్గరకెళ్లబోతుంటే.. తోడపెద్దు కోపంగా కొమ్ము విసిరింది. సైదులు ఒడుపుగా తప్పుకొన్నాడు. లేకపోతే అది అతని గుండెల్ని చీరేసుండేది.ఓ ఇద్దరు ధైర్యంచేసి తోడపెద్దు వెనుకనుంచొచ్చి, దాని మూపురానికి నారాయణకట్టు వేసి, దాని కొసను ముగుదాడుకు బిగించారు. నారాయణకట్టు తోడపెద్దు మెడను పైకిలాగి పెట్టింది. మెడొంచితే ముగుదాడు ముక్కులో మంటపెట్టడంతో అది వెనుగడుగేసింది. దాంతో దాసుడి శవాన్నెత్తుకుని షెడ్డు బయటకు తీసుకొచ్చాడు సైదులు. దాసుడ్ని తోడపెద్దు పొడిచి చంపడం అక్కడున్నవారు జీర్ణించుకోలేక పోతున్నారు.'సిమ్మాద్రి అప్పన్నసామి! ఏటయ్య ఇది? నిత్తెం నీ సేవసేసే నీ దాసుడ్ని ఇలాగ పొడిసి సంపీడం నాయమా?' అని నిష్టురమాడుతున్నారు.తోడపెద్దు వారి నిష్టురోక్తులను పట్టించుకోవడంలేదు. అది హుంకరిస్తూ నిట్రాట చుట్టూ తిరుగుతోంది.
దాసుడికి ఆ తోడపెద్దుతో అనుబంధం ఈనాటికాదు. దానికి యేడాదిన్నర వయస్సు నుంచీ ఉంది. సింహాచలం చుట్టుపక్కలుండే జిల్లాల్లో ఊరుకో తోడపెద్దు సేవ గరిడి ఉంటుంది. తోడపెద్దును సాక్షాత్తూ సింహాద్రి అప్పన్నస్వామిగా భావించి పూజిస్తారు. తరతరాలుగా సాగుతున్న ఈ సంప్రదాయం ఆ ఊర్లో దాసుడు వంశస్థులే కొనసాగిస్తూ వస్తున్నారు. అలా వారసత్వంగా వచ్చిన ఆ బాధ్యతను దాసుడు భక్తిగా, శ్రద్ధగా నిర్వర్తిస్తున్నాడు.
అతను బాధ్యత చేపట్టిన రెండేళ్లకే ఆ గ్రామ తోడపెద్దు వార్ధక్యంతో కాలం చేసింది. దాంతో దాసుడు భోగి పండుగరోజు పుట్టిన దూడ కోసం వెతుకులాట ఆరంభిస్తే.. ఓ గ్రామ రైతు దగ్గరుందని తెలిసింది. దాసుడు తమ సేవ గరిడి బృందంతో కలిసెల్లడిగితే.. ఆ రైతు సంతోషంగా దూడను దానమిచ్చాడు. దాన్ని తీసుకొచ్చి ముగుదాడు వేసి తోడపెద్దుగా కొలుసున్నాడు. అది రెండు పళ్లు వేశాక అచ్చుపోత వేడుక చేయాలి. అందుకోసం దాసుడు ఎదురుచూస్తుండగానే.. ఆ సమయం రానే వచ్చింది.దాంతో దాసుడు సేవ గరిడి బృందంతో కలిసెల్లి ఆ ఊరి సర్పంచ్ నూకరాజుకు విషయం చెప్పాడు.దాసుడికి ఆ తోడపెద్దుతో అనుబంధం ఈనాటికాదు. దానికి యేడాదిన్నర వయస్సు నుంచీ ఉంది. సింహాచలం చుట్టుపక్కలుండే జిల్లాల్లో ఊరుకో తోడపెద్దు సేవ గరిడి ఉంటుంది. తోడపెద్దును సాక్షాత్తూ సింహాద్రి అప్పన్నస్వామిగా భావించి పూజిస్తారు. తరతరాలుగా సాగుతున్న ఈ సంప్రదాయం ఆ ఊర్లో దాసుడు వంశస్థులే కొనసాగిస్తూ వస్తున్నారు. అలా వారసత్వంగా వచ్చిన ఆ బాధ్యతను దాసుడు భక్తిగా, శ్రద్ధగా నిర్వర్తిస్తున్నాడు. తన హయాంలో ఆ వేడుక జరగడం అదృష్టంగా భావించిన నూకరాజు.. అచ్చుపోతకు ముహూర్తం నిర్ణయించి, ఊరంతటినీ సాయమందించండి” అని చెప్పాడు.దానికి ఊరంతా సంతోషంగా తమ సమ్మతిని తెలిపింది. అదిగో ఆ రోజే.. భార్యవెంట ఆ ఊరికి ఇల్లరికమొచ్చాడు సైదులు. పూర్వాశ్రమంలో అతనూ ఓ దాసుడే! అచ్చుపోత గురించి తెలుసుకుని సరైన సమయానికొచ్చానని సంతోషించాడు. దాసుడ్ని కలిసి.. సేవ గరిడి పాటలన్నీ పాడి వినిపించాడు. రాగంతీసి పాడుతున్న విధానానికి, అతని మాటల చమత్కారానికి పులకించిపోయి.. సైదులును తమ బృందంలో కలిపేసుకున్నాడు దాసుడు.సైదులుకు మరో వ్యాపకంలేదు. రోజంతా దాసుడితో ఉంటూ, అతనితోపాటు చందాలకు తిరుగుతూ.. ఎవరు ఎంతిస్తున్నారో చూస్తున్నాడు. దండిగా వసూలవుతున్న చందాలను చూసి ఆశ్చర్యపోతున్నాడు.'ఈ ఊరోల్లకు తాడిపెద్దుంటే బత్తెక్కువే!' అనుకుంటూ ఈర్ష్యపడుతున్నాడు.దాసుడు ఊరి జనమిస్తున్న చందాలతో ఖర్చుకు వెనుకాడకుండా ఏర్పాట్లు చేస్తున్నాడు. అంత ఖర్చెందుకని సైదులుకు అనిపించేది. వసూలైన డబ్బులో కొంత వెనకేసుకోమని ఓ రోజు సలహా కూడా ఇచ్చాడు.“దేవుడి సొమ్ముకు ఆసపడేటోడ్నిగాదు. నా రెక్కల కష్టం నాకు సాలు! ఇంకెప్పుడూ ఇలాటి సలహాలివ్వకు” అంటూ కోప్పడ్డాడు దాసుడు.

# మాదారం గ్రామంలో ఉపాధ్యాయ దినోత్సవం





**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ మాదారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యువజన వికాస్ సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పటాన్ చెరు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జలగరి ఎట్టయ్య ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై, ఉపాధ్యాయులను సత్కరించారు. %ాూజ% పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో, ఉపాధ్యాయులలో స్ఫూర్తిని నింపిందని తెలిపారుఈ కార్యక్రమంలో జలగరి ఎట్టయ్య ముదిరాజ్, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు కవిత , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాచార్యులు శోభారాణి , యువజన వికాస్ సమితి అధ్యక్షులు బి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎస్ విజయ్ గౌడ్, ఉపాధ్యాయులు పద్మజ, సత్యనారాయణ, కృష్ణ గౌడ్, భానుమతి, సత్యనారాయణ, షణ్ముఖ, సంతోష్, స్వామి, అనిల్ కుమార్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

